# ఆర్థిక అక్షరాస్యతపై ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ అవగాహన కార్యక్రమం



హైదరాబాద్: నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్‌తో కలసి 'ఐఐఎఫ్ఎల్ మిలాన్' పేరుతో సామాజిక అనుసంధాన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా 700 పట్టణాల్లో 1,206 ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించినట్టు, ఇందులో 52,900 మంది పాల్గొన్నట్టు సంస్థ తెలిపింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళికకు సిద్ధమయ్యే విషయంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం.